## రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలి

### ఫోన్‌లో ఇరిగేషన్ ఎస్ఈని కోరిన హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, మార్చి 11, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గంలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన రంగనాయకసాగర్ నుంచి నంగునూర్ మండలం వెళ్లే కుడి కాలువలో కొద్ది రోజుల నుంచి తుంగ, పూడిక పెరుకపోయి 310 క్యూసెక్కులు నీరు వెళ్లాల్సి ఉండగా 115 క్యూసెక్కుల నీరు మాత్రమే వెళ్తుందని దీంతో రైతులు నీరు రాక ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు దృష్టికి రాగా వెంటనే ఆయన స్పందించి ఇరిగేషన్ ఎస్ఈ సుధాకిరణ్‌తో బుధవారం ఫోన్‌లో మాట్లాడారు. లాంగ్‌భూం మిషన్‌లు తెప్పించి కాలువల్లో తుంగ,పూడికను తొలగించి చివరి ఆయ కట్టువరకు నీరు అందించాలని ఆదేశించారు. నంగునూర్ మండలానికి వెళ్లే ప్రధాన కుడికాలువలో తుంగ పెరుకుపోయిందని చెప్పినా తొలగించకపోవడంతో చెరువుల్లో నీరు అందక రైతుల పొలాలకు నీరు రాక ఆందోళన చెందుతున్నారని తెలిపారు. మిట్టపల్లి వద్ద కాలువ లోతుగా ఉండడం వలన సాధారణ ఇటాచ్, జేసీబీలతో కాకుండా లాంగ్ భూం మిషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి కాలువల్లో తుంగను పూడికను తొలగించాలన్నారు. రైతులకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందేలా చూడాలని ఆదేశించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## పుల్‌కల్‌లో ఉపాధి పనులపై ప్రజా దర్బార్

**పుల్‌కల్, మార్చి 11, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన పుల్‌కల్‌లోని రైతువేదికలో బుధవారం ఉమ్మడి పుల్‌కల్ మండలానికి సంబంధించి ఉపాధి పనులపై 15వ విడత ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి బాలరాజు హాజరయ్యారు. 1 ఏప్రిల్ 2024 నుంచి 31 మార్చి 2025 వరకు ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించి బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఉపాధి కూలీలకు ఎప్పిటికి అప్పుడు 100 రోజుల పనికల్పించాలని అధికారులు సూచించారు. కొత్త జాబ్‌కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకుంటే కార్డులు జారీ చేయాలని సూచించారు. పనులలో కొలతలో తేడాలు రాకుండా చూడాలని సూచించారు. పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్ ద్వార జరిగిన సిసి రోడ్డు పనులు, డ్రైనేజీ పనులులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఆనందమేరి, విజిలెన్స్ అధికారి నాగేశ్వరరావు, పంచాయితీ రాజ్ ఏఈ శశికుమార్, ఏపీఓ సంతోష్, ఎస్ఆర్పి కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

### జనాభా గణనలో అధికారులు పాల్గొని

## విజయవంతంగా పూర్తిచేయాలి : కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జనాభా గణనలో అధికారులు పాల్గొని విజయవంతంగా పూర్తిచేసి ఈ సెన్సెస్-2027 జిల్లాను మొదటిస్థానంలో నిలపాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. కలెక్టరేట్‌లో బుధవారం సెన్సెస్-2027 పై తహసీల్దార్లు, ఎంపిడిఓలు, జిల్లా అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆమె పాల్గొని దిశా నిర్దేశం చేశారు. జనాభా గణన ద్వారా ప్రభుత్వ ప్రణాళికలు, విధాన నిర్ణయాలు, నిధుల కేటాయింపు కోసం ఈ డేటా చాల కీలకమన్నారు. దేశంలో సాధారణంగా ప్రతి పదేళ్లకోసారి జనాభా గణన చేయడం జరుగుతుందని 2021లో కరోనా వల్ల జనాభా గణన చేయలేదన్నారు. జనాభా గణన చేయడం ఇది 8వ సారి అన్నారు. సెన్సస్-2027లో గణన ఫేస్-లో గృహాల జాబితా ఫేస్-2లో జనాభా జాబితాను సేకరిస్తారని తెలిపారు. గతంలో జరిపిన సెన్సెస్‌కి ఇప్పుడు జరిగే సెన్సెస్‌కి చాలా వ్యత్యాసం ఉంటుందని చెప్పారు. ఈ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో డిజిటర్ విధానం జరుగుతుందని మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారని వివరించారు. మే నెలలో ఈ ప్రక్రియ ఇళ్ల గణన తహసీల్దార్లు, ఎంపిడిఓలు 3 రోజుల శిక్షణ క్లుప్తంగా నేర్చుకోవాలని నియమావళి ప్రకారం ప్రక్రియ జరపాలన్నారు. ప్రతి లిస్ట్ రోజు డేటా ఎప్పటికప్పుడు తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, డిఆర్‌డిఎపిడి జయదేవ్ అర్య, సిపిఓ దశరథ్, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అసిస్టెంట్ సెన్సెస్ అధికారి రమాదేవి, ఉష పాల్గొన్నారు.

### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు...

**కోహెడ, మార్చి 11,ప్రభాతవార్త:** మండలపరిధిలోని శనిగరం గ్రామం లోగల జిల్లా పరిషత్, మండల ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అన్నం, గుడ్డు, పాలకూర పప్పు, కర్రీలను పరిశీలించారు. పాలకూర పప్పు పలుచగా ఉండడం చూసి అసహనం వ్యక్తంచేశారు. మెనూ పాటిస్తూ కూరలు నాణ్యతతో ఉండాలని ఇష్టానుసారంగా వంటచేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. అనంతరం తంగళ్లపల్లి గ్రామంలోగల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆహార పదార్థాలు తనిఖీచేశారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ రుచికరంగా వండాలని విద్యార్థులకు భోజనం, వసతి, చదువు విషమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేసుకోవాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. అలాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల పరిధిలోని శనిగరం గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ శుద్ది చేసే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడంతో పాటు వేసవికాలం దృష్ట్యా జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం తంగళ్లపల్లి గ్రామ శివారులో 23 ఎకరాల విస్తీరణంలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను ఆమె పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## బొడ్మట్‌పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

### మెదక్ జిల్లా జెడ్పి సిఇవో ఎల్లయ్య



గ్రామంలోని పరిసరాలను పరిశీలిస్తున్న జడ్‌పి సిఇవో ఎల్లయ్య

**టేక్మాల్, మార్చి 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామాన్ని బుధవారం జిల్లా పరిషత్ కార్యనిర్వాహణ అధికారి ఎల్లయ్య సందర్శించారు. గ్రామాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి ఆదర్శ గ్రామంగా తయారు చేయడంలో గ్రామస్తుల సహకారం ఉండాలన్నారు. గ్రామాభివృద్ధికి అందరి సహకారం తప్పనిసరి అని, ఇంటి పన్ను చెల్లించాలన్నారు. ఆదర్శ గ్రామంగా గ్రామాన్ని తీర్చిదిద్దాలంటే గ్రామంలోని వీధి దీపాలు, పరిశుద్ధం మంచి నీరు పచ్చ ధనం తడి పొడి చెత్త వేరు చేయడం ప్రజల ప్రవర్తనలో మార్పు రావాలని సమస్యలు లేకుండా చూడాలని ఆయన తెలిపారు. గ్రామస్తులు ఇంటి పన్ను చెల్లిసే గ్రామంలోని సమస్యలపై అడిగే హక్కు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ మౌనిక గ్రామస్తులు నాగభూషణం, రవిశంకర్, నర్సింలు, భూషణం, కరీం, రాందాస్ సందీప్, గంగయ్య, గ్రామపంచాయతి కార్మికులు పాల్గొన్నారు.

### టెన్త్ ప్రశ్నాపత్రాలను భద్రపరిచిన అధికారులు..

**నారాయణఖేడ్, మార్చి 11 ప్రభాతవార్త :** మార్చి, ఏప్రిల్ నెలలలో జరగనున్న ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలను ఖేడ్ ఎంఈఓ విశ్వనాథ్, సిర్గాపూర్ ఎంఈఓ నాగారం శ్రీనివాస్ సెట్ 2కు సంబంధించినవి ఆయా పోలీసుస్టేషన్లలో భద్రపర్చారు. సిర్గాపూర్ సీఎస్ లక్ష్మణ్, డీఓ మహేశ్వర్‌రావు, కద్పల్ సీఎస్ రమేష్, డీఓ బద్రప్పలకు అప్పగించారు. వారు తెలుగు నుండి సోషల్ వరకు ప్రత్యేకమైన పెట్టెలలో భద్రపరిచి సీలువేసి దాచి ఉంచారు. పరీక్ష సమయంలో రోజువారిగా ఉదయం 8.30 నిమిషాలకు పోలీసు స్టేషన్ నుండి ప్రశ్న పత్రం విడుదల చేసుకుని పరీక్ష కేంద్రంకు చేరుకుని, పరీక్షను నిర్వహించిన పిమ్మట జవాబు పత్రాలను నిర్దేశిన మూల్యాంకన కేంద్రానికి సీల్డ్ ప్యాకెట్‌లో ఉంచి పోస్ట్ ద్వారా పంపుతారు. బుధవారం నారాయణ ఖేడ్ డివిజన్ పరిధి లోని అన్ని పరీక్ష కేంద్రాలకు సంబంధించిన ప్రశ్న పత్రాలను పీఎస్‌ల వారిగా మనూరు, నారాయణఖేడ్, కంగ్టి, సిర్గాపూర్, కల్హేర్ లలో భద్రపరనైనది.



ఎస్ఎస్‌సీ పరీక్షా ప్రశ్న పత్రాలను భద్రపరుస్తున్న అధికారులు.

# హుస్నాబాద్ మున్సిపల్ అభివృద్ధికి రూ.21.88

- ✱ మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం
- ✱ హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి బడ్జెట్‌ను సద్వినియోగం చేయాలి...
- ✱ రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, మార్చి 11, ప్రభాతవార్త**

మున్సిపల్ బడ్జెట్‌ను సమర్ధంగా వినియోగించి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ పాలకవర్గం, అధికారులకు సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మున్సిపల్ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. మున్సిపల్ వార్షిక బడ్జెట్ రూ. 21 కోట్లు 88 లక్షల అంచనా ఆదాయం కాగా, అదే మొత్తాన్ని వ్యయంగా కౌన్సిల్‌లో ప్రతిపాదించారు. బడ్జెట్‌ను మున్సిపల్ పాలకవర్గ సభ్యులు చేతులు పైకెత్తి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపాలిటీకి వివిధ మార్గాల్లో వచ్చే ఆదాయాన్ని సద్వినియోగం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అబ్దుల్ హమీద్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### 22న సిఎం చేతులమీదుగా ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం : మంత్రి

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో నూతనంగా నిర్మించిన ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని ఈ నెల 22వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ యాంత్రికీకరణ పథకం కింద మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కన్నపేట,హుస్నాబాద్, కోహెడ మండలాలకు చెందిన 38 మంది రైతులకు రూ.53 లక్షల 80 వేల విలువైన వ్యవసాయ పరికరాలను 50 శాతం సబ్సిడీతో పంపిణీ చేశారు. రైతులు ఈ పథకం ద్వారా అందుబాటులో ఉన్న వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండు మూడు రోజుల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కలిసి సిఎం పర్యటన ఏర్పాట్లలో భాగంగా ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలించనున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో ఉపయోగపడే చిన్నచిన్న పరికరాలను గతంలో రైతులకు అందించలేదని, ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్నదని చెప్పారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ కింద ఇంకా వ్యవసాయ పరికరాలను అందించే అవకాశం ఉందని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఆచార్య కృష్ణకుమార్

## మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు

**వర్గల్, మార్చి 11 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో బుధవారం 'ద్వైపాక్షిక సమస్యలపై భౌగోళిక రాజకీయాల ప్రభావం' అనే అంశంపై కళాశాల రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర విభాగ అధ్యక్షులు ఆచార్య కృష్ణకుమార్ ముఖ్య అతిథిగా హాజరై భౌగోళిక రాజకీయాలు అంశం మీద వివిధ పత్రసమర్పకులు రాసిన 'సావనీర్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాల భౌగోళిక స్థానం, సహజ వనరులు, భూభాగం, జనాభా వంటి అంశాలు ప్రపంచ రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ అంశాలు దేశాల శక్తి సామర్థ్యాలను నిర్ణయించడంలో ప్రధానమైనవిగా నిలుస్తాయన్నారు. సాంకేతిక అభివృద్ధి, సైబర్ సెక్యూరిటీపై నియంత్రణ, కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం, ఆర్థిక దైత్యం వంటి అంశాలు ఆధునిక అంతర్జాతీయ రాజకీయాలలో కీలకంగా మారాయని వివరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ చల్లమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భౌగోళిక రాజకీయాలు ఒక దేశ ఆర్థిక స్థితిని ఏ విధంగా మారుస్తాయి అనే దానిపై వివరించారు. కాగా ఈ సదస్సులో 8 మంది స్కాలర్స్ జియో పొలిటిక్స్ అంశంపై పత్ర సమర్పణ చేయగా కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగ అధ్యాపకులు జి.భాగ్యలక్ష్మి కూడా పత్ర సమర్పణ చేశారు. కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఏకె.చందన,రజినిలు సదస్సును నిర్వహించగా సృజన, జె.దీప్తిలు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ సదస్సులో బేగంపేట్ మహిళా మరియు పిజి కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మారోజు రామాచారి, కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ గద్దం భాస్కరరావు, ఏటిపి వర్జిని దేదీప్య, డిడబ్ల్యూ జయలక్ష్మి, వివిధ విశ్వవిద్యాలయ పిహెచ్‌డి విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో హత్యకేసును ఛేదించిన పోలీసులు

### బంగారం వెండి నగల కోసం హత్య చేసిన తాపీమేస్త్రి

**మెదక్, మార్చి 11, ప్రభాతవార్త :**

తాపీమేస్త్రి తన వద్దకు కూలీగా వచ్చే ఇద్దరు మహిళలతో వివాహేతర సంబంధం పెట్టుకుని బంగారం, వెండి నగల కోసం ప్రియురాలుతో కలిసి మరో ప్రియురాలిని హత్య చేసిన ఘటన మెదక్ జిల్లాలో కలం కలంరేపింది. మెదక్ డిఎస్‌పి ప్రసన్నకుమార్ మీడియాకు వివరాలు వెల్లడించారు. పాపన్నపేట మండలం ఏడుపాయల చేల్మేకుంట వద్ద అనుమానా స్పదస్థితిలో మృతి చెందిన మహిళా హత్య కేసును మెదక్ పోలీసులు సీసీటీవీ, సీడీఆర్ ఆధారంగా ఒక్క రోజులో ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ పంపించారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలం నగరం గ్రామానికి చెందిన కొమ్మాట రాజు తాపీ మేస్త్రి పని చేస్తున్నాడు. పాపన్నపేట మండలం కొడపాక గ్రామానికి చెందిన సులోచన, రామాయంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన బానోతు భూలి అలియాస్ రేనా ఇద్దరు మెదక్‌పట్టణానికి అడ్డా కూలికి వచ్చేవారు. అక్కడి నుంచి పట్టణంలోని పాలుకాలానీలలో తాపీమేస్త్రి రాజుతో కలిసి ఒకే ద్విచక్ర వాహనంపై పనికి వెళ్లేవారు.ఈ నేపథ్యంలో సులోచన తో తాపీమేస్త్రి రాజుతో వివాహేతర సంబంధం ఏర్పడింది..కట్‌చేస్తే...తాపీ మేస్త్రి ఆమెతో వచ్చే మరో మహిళా భూలి, అలియాస్ రేనాతోనూ వివేహతర సంబం ధం పెట్టకున్నాడు. ఈ క్రమంలో తాపీమేస్త్రి రాజు, భూలితో సులోచన అను మానంతో తరుచూ గొడవపడేది. ఈ సందర్భంగా సులోచనను ఎలాగైనా అడ్డు తొలిగించాలని పథకం పన్ని ఏడుపాయలకు రాజు ద్విచక్ర వాహనంపై ఎక్కించు కుని ఏడుపాయల చేల్మేకుంట వద్దకు తీసుకు వెళ్లి ముగ్గురు కలిసి మద్యం తాగారు. రాజు భూలి తో వివాహేతర సంబంధం పెట్టుకున్న విషయంలో మాట మాట పెరగడంతో మరో ప్రియురాలు భూలి మృతురాలు సులోచన కాళ్లు పట్టుకోడి మేస్త్రి రాజు పక్కనే ఉన్న కట్టెతో మెహంపై కొట్టాడు. దీంతో తీవ్ర రక్తస్రావమై సులోచన అక్కడికక్కడే మృతి చెందింది. అరంతరం మృతురాలి నుంచి వెండినగలు, నాలుగు గ్రాముల బంగారాన్ని, మొబైల్ ఫోన్ తీసుకుని పరారయ్యారు. మృతురాలి అన్నయ్య పట్నం దేవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పాపన్నపేట పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మెదక్ డిఎస్‌పి ఆధ్వర్యంలో మెదక్ రూరల్ సిఐ పాపన్నపేట ఎస్ఐ, సిసిఎస్ ఎస్సై సిసిసిఎస్ బృందం, ఐడి పార్టీలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సీసీటీవీ ఫుటేజ్, సిడిఆర్ విశ్లేషణ ఆధారంగా ఈరోజు ఉదయం నిందితులను పట్టుకుని అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించారు.

నిందితుల నుంచి నాలుగు గ్రాముల బంగారం 24 తులాల వెండి ఒక ద్విచక్ర వాహనం ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు 24 గంటల్లో కేసును చేదించినందుకు మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ ను రూరల్ సీఐ చార్జిని సిసిఎస్ సీఐ రాజశేఖర్‌ను పాపన్నపేట ఎస్సైని ఎస్పీ అభినందించారు.



బైపాస్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

## రోడ్డు పనుల్లో నాణ్యతాలోపాలు ఉండొద్దు

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 11, ప్రభాతవార్త :** సంగారెడ్డి బైపాస్ రోడ్ విస్తరణ కోసం జరుగుతున్న పనులను బుధవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును నిర్మాణ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో ఇంటి వద్ద మూల పై సర్కిల్ రానున్న నేపథ్యంలో అక్కడ ఉన్న చెట్లను, నిర్మాణాలను సాధ్యమైనంతత్వరగా తొలగించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఐబి గెస్ట్ హౌస్ నుంచి మొదలుకుని బసవేశ్వర విగ్రహం వరకు జరుగుతున్న విస్తరణ పనుల్లో వేగం పెంచాలని, రోడ్ పనుల్లో ఎలాంటి నాణ్యత లోపాలు ఉండకూడదని కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్‌ప్రెసిడెంట్ జార్జ్ కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

### అసైన్డ్ భూమి ఆక్రమణను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

**హత్నూర మార్చి 11, ప్రభాతవార్త :** అసైన్డ్ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టేందుకు యత్నించిన వారి ప్రయత్నాలను బుధవారం హత్నూర రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. పేదలకు అసైన్మెంట్ ద్వారా కేటాయించిన భూమిని కొనుగోలు చేసి అందులో బోరు వేసి సిమెంట్ పలకలను ఏర్పాటుచేసిన హత్నూర మండలం తురకల ఖానాపూర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 57 లో దానిని గుర్తించిన రెవెన్యూ అధికారులు ట్రాక్టర్ ద్వారా సిమెంట్ పలకలను తొలగింపజేశారు. గ్రామానికి చెందిన పేదలకు కేటాయించిన అసైన్డ్ భూమిలో ఎనిమిది గంటల స్థలాన్ని ఓ స్థిరాస్తి వ్యాపారి 2019లో కొనుగోలు చేశాడని గ్రామస్తులు తెలిపారు. ఆ స్థలం చుట్టూ సిమెంట్ పలకలు వేసి రెండు వైపులా ఇనుప గేట్లు పెట్టారని, అందులో నిర్మాణాలు చేపట్టేందుకు బోరు వేయించగా.. స్థానికులు గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్రావు, ఆధ్వర్యంలో సిబ్బంది సిమెంట్ పలకలను తొలగింపజేశారు.



సిమెంటు పలకలను ట్రాక్టర్‌తో తొలగింపజేస్తున్న అధికారులు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పుల్‌కల్, మార్చి 11, ప్రభాతవార్త:** మండలపరిధిలోని సింగూర్ గ్రామ శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధిలోని పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన గాజుల యాదుల్(55) సదాశివపేట మండలం మాలపాడు గ్రామానికి వెళ్లి మోటారు సైకిల్‌పై స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొనడంతో యాదుల్ అక్కడికి అక్కడే మృతిచెందాడన్నారు. విషయం తెలుసుకున్న పుల్‌కల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఎంఆర్‌ఎఫ్ పరిశ్రమలో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని గ్రామస్థులు తెలిపారు.

### చికిత్స పొందుతూ మహిళ మృతి

**ములుగు, మార్చి 11 (ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన మహిళ చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన ములుగు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం... ములుగు గ్రామానికి చెందిన కటికె బుచ్చవ్వ, భర్త నర్సయ్య రోడ్డు పక్కన మొక్కజొన్న కంకులు అమ్ముకుంటూ జీవనం సాగించేవారు. రోజుమాదిరిగానే మంగళవారం సాయంత్రం టివిఎస్ చాంప్ వాహనంపై ఇంటికి వెళ్తుండగా రోడ్డు దాటే క్రమంలో సిద్దిపేట వైపు నుండి హైదరాబాద్ వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలకు గురైనవారిని చికిత్స నిమిత్తం లక్ష్మక్కపల్లిలోని ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుచ్చవ్వ బుధవారం ఉదయం మృతిచెందింది. భర్త నర్సయ్య చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ములుగు పోలీసులు తెలిపారు.

### నిజంపేట్‌లో జూదరుల అరెస్టు

**కల్హేర్, మార్చి 11, ప్రభాతవార్త:** నిజాంపేట్ మండలం మొదల్లకుంట తండా శివారులో పేకాట ఆడుతున్నవారిని అదుపులోకి తీసుకున్నట్లు కల్హేర్ ఎస్ రవిగౌడ్ తెలిపారు. గ్రామ శివారులో జూదం ఆడు న్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు జూద గృహంపై దాడిచేసి పేకాట ఆడుతున్న ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకుని వారినుంచి 5080 రూపాయలను, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవిగౌడ్ వివరించారు.

### వెండికోలులో 40 ట్రాక్టర్‌ల ఇసుక నిల్వలు సీజ్

**చౌటకూరు, మార్చి 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వెండికోలు లో అక్రమంగా నిల్వ ఉంచిన 40 ట్రాక్టర్ల ఇసుక నిల్వను రెవెన్యూ, మైనింగ్ అధికారులు బుధవారం సీజ్ చేశారు. వెండికోలు గ్రామానికి చెందిన కొందరు మంజీర నది నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలించి నది ఒడ్డున నిల్వ చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు ప్రమోద్‌కుమార్, సైదులు దాడులు నిర్వహించి ఇసుక నిల్వలను సీజ్ చేశారు. అనుమతి లేకుండా ఇసుకును తరలించినా, నిల్వ చేసిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. సీజ్ చేసిన ఇసుకను రెండు మూడు రోజుల్లో వేలం వేస్తామని ప్రకటించారు.



వెండికోలులో ఇసుక నిల్వలను సీజ్ చేస్తున్న అధికారులు

# ప్రాజెక్టు మరమ్మతు పనులు నాణ్యతతో చేపట్టేలా చర్యలు

- ◆ వచ్చే ఖరీఫ్‌కల్లా రివిట్‌మెంట్ పునరుద్దరణ
- ◆ 6 కిలో మీటర్ల మేర పనులు
- ◆ సాగుకు నో...తాగుకు ఓకే
- ◆ ప్రాజెక్టును సందర్శించిన డ్యాం సేఫ్టీ అధికారులు



సింగూరు ప్రాజెక్టును సందర్శిస్తున్న డ్యాం సేఫ్టీ అధికారులు

**పుల్‌కల్, మార్చి 11, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టు ఆనకట్ట మరమ్మతు పనులను పూర్తిస్థాయి నాణ్యతతో చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని, వచ్చే ఖరీఫ్ సీజన్ కల్లా ఆనకట్ట రివిట్‌మెంట్ పునరుద్దరణ పనులు పూర్తయ్యేలా చూస్తున్నామని డ్యాం సేఫ్టీ అధికారులు స్పష్టం చేశారు. పూణే సీడబ్లుపీ ఆర్ఎస్ రిటైర్డ్ చైర్మన్, డ్యాం సేఫ్టీనిపుణులు విజయ్ త్రింబక్‌దేశాయి, రిటైర్డ్ జియో టెక్నికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ చీఫ్ రిసెర్చ్ సైటింట్స్ బి.మురళీధర్, ఐఐటీ హైదరాబాద్ హైడ్రాలజీ అండ్ హైడ్రో క్లైమటాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ సతీష్‌కుమార్, రిటైర్డ్ జియోలజీ ఫౌండేషన్ డైరెక్టర్ జీఎస్ఐ సభ్యులుఎం రాజు, రిటైర్డ్ డిజైన్స్ అండ్ డ్యామ్‌సేఫ్టీ ఈఎన్‌సీ బి.లక్ష్మణ్ రావులతో కూడిన అధికారుల బృందం బుధవారం ప్రాజెక్టును సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 40-50 ఏళ్లక్రితం ఆనకట్టకు అమర్చిన రివిట్‌మెంట్ నీటి అలల తాకిడికి దెబ్బతినడంతో పాటు ఆనకట్ట మట్టి సైతం కొట్టుకుపోయినందున ఆనకట్ట మరమ్మతు చేపట్టేందుకు పలు పర్యాయాలు డ్యాం సేఫ్టీ బృందం ప్రాజెక్టును పరిశీలించి, ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించడతో మరమ్మతులకు ప్రభుత్వం 16 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. మొదటగా రివిట్‌మెంట్ కుంగిపోయిన ప్రాంతంలోనే పునరుద్దరించాలని సూచించినప్పటికీ, పలు సమీక్ష సమావేశాల్లో మొత్తం 6 కిలో మీటర్ల మేర రివిట్‌మెంట్ పనులు చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ ఈఈ భీం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టులో 8 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని, తాగు నీటికి ఎలాంటి డోకా లేదని, సాగు నీటికి ఇప్పటికే క్రాప్ హాలిడే ప్రకటించామని గుర్తు చేశారు. మిషన్ భగీరథ, హెచ్ఎండబ్ల్యుఎస్‌కు 5 టీఎంసీల నీటి నిల్వలు సరిపోతాయన్నారు. నీటి నిల్వలు ఎక్కువగా ఉన్నాయని డ్యాం సేఫ్టీ అధికారులు సూచిస్తే మరిన్ని నీటిని ఖాళీ చేయిస్తామన్నారు. డ్యాం సేఫ్టీ అధికారుల బృందం రెండు, మూడు రోజుల్లో నివేదక అందచేస్తారని, ఆ నివేదిక ఆధారంగానే ముందుకు వెళ్తామన్నారు. పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చే ఖరీఫ్ సీజన్‌లోగా పూర్తి పూర్తయ్యేలా పనులు కొనసాగుతున్నాయని, వాతావరణం అనుకూలంగా లేకుంటే వచ్చే ఏడాది వరకు పనులు పూర్తి చేస్తామన్నారు. పనుల నిర్వాహణకు అగ్రిమెంట్ గడువు వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు ఉందని పేర్కొన్నారు. పనులు పూర్తి నాణ్యతతో చేపడతామన్నారు. 2022లో ప్రభుత్వానికి పంపిని ప్రతిపాదన మేరకు 16 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. వచ్చేబడ్జెట్‌లో నిధులు సరిపోకపోతే మరిన్ని నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. పనుల నిర్వాహణ పట్ల డ్యాం సేఫ్టీ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అంతకు ముందు డ్యాం సేఫ్టీ అధికారుల బృంధం ఇటీవల ప్రారంభమైన రివిట్‌మెంట్ పునరుద్దరణ పనులను పరిశీలించాక కుడి వైపు ఆనకట్టను సందర్శించారు. అధికారుల బృంధం వెంట నీటి పారుదల శాఖ సీఈ రాజ్యమ్మ, ఎస్ఈ రఘునాథ్, ప్రాజెక్టు డీఈఈ నాగరాజు, ఇంటనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

## కౌడిపల్లిలో ఘనంగా జ్యోతిర్ముడి మహోత్సవం

**కౌడిపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:**

కౌడిపల్లిలో ఘనంగా శివస్వాముల జ్యోతిర్ముడి మహోత్సవం కౌడిపల్లి శ్రీ అభయరామాలయ శివసన్నిధానంలో శివస్వాములు గురుస్వామి పొన్నం మనోహర్‌గౌడ్ సారథ్యంలో 41రోజులదీక్ష మాలధారణ తీసుకొని శివనామ స్మరణతో ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆదివారం శ్రీశైల మల్లికార్జున జ్యోతి స్వరూపానికి సమర్పించే జ్యోతిర్ముడి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వీరితోపాటు శ్రీ అభయరామాలయ సన్నిధానశివ డాక్టర్ సత్యంశివ, టిఆర్ఎస్ నాయకులు పూల నవీన్, కౌడిపల్లి వార్డు సభ్యులు బర్ల మహేష్, సందీప్ కుమార్, దేవులపల్లి గ్రామ ఉపసర్పంచ్ మంగళపర్తి శ్రీకాంత్, మహమ్మద్ నగర్ సొసైటీ సీఈవో దుర్గయ్యగౌడ్, ఆర్ఎంపి డాక్టర్ శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, కౌడిపల్లి ఏరియా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు కొన్న మనోహర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్‌గుప్తా, నాయకులు నాన్దల భిక్షపతి గుప్తా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే సమాజ పురోగతికి పునాది

**-పద్మశాలి సంక్షేమసంఘం జిల్లా కార్యదర్శి లావణ్య మధునాల**

**పటాన్‌చెరు, మార్చి 11, ప్రభాతవార్త:**

మహిళా సాధికారతే సమాజ పురోగతికి పునాదిరాయి అని, పురుషులకు సమానంగా మహిళలు అన్నిరంగాలలో తమకంటూ ఒప్రత్యేకతను చాటుకుంటూ నేటితరం మహిళగా నిలుస్తున్నారని పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి లావణ్య మధునాల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం పటాన్‌చెరు పట్టణంలో పద్మశాలి మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ గీత వెంకట్ అధ్యక్షతన. జరిగిన సమావేశంలో లావణ్య మధునాల మాట్లాడుతూ, చేనేత రంగంలో చేనేత మహిళల కృషి సంప్రదాయానికి అద్దం పడుతుందన్నారు. నేటికీ దేశంలో సంస్కృతీసంప్రదాయాలకు చేనేత రంగం ప్రతీకగా నిలుస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో అనేకమంది మహిళలు నూలు వడకడం, బట్టలు నేయడం వంటి పనుల్లో నిమగ్నమై తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పాఠశాలలో స్వయం పరిపాలన జరుపుకుంటున్న విద్యార్థినులు

**అల్లాదుర్గం, మార్చి 11, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థినులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి తోటివిద్యార్థులకు పాఠాలను బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా రిత్విక, కలెక్టర్‌గా రేవంతిక, ఎంఈఓగా నీతిక, పీఈటిగా మౌనికలు వ్యవహరించారు. ఉత్తమబోధన చేసిన ఉపాధ్యాయులైన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు బేబి, ప్రశాంతిలు ప్రత్యేకంగా అభినందిస్తూ బహుమతులను అందచేశారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

**వెల్దుర్తి, మార్చి 11, ప్రభాతవార్త:**

మండలంలోని అందులో పల్లి గ్రామంలో గల ఎంపియు పిఎస్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులు తోటి విద్యార్థులకు విద్యాబోధన నిర్వహించారు. డి ఈవోగా అభినందన. ఎంఈఓ గా జి అమూల్య. హెచ్ఎం గా ఎస్ నవీన్. ఉపాధ్యాయులుగా సృజన్. విగ్నేష్. త్రిష. కార్తీక్. స్నేహ నువ్వు పాల్గొనడం జరిగింది అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి మహేష్. ఉపాధ్యాయురాలు పద్మ పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మెదక్ (టౌన్ ), మార్చి 11, ప్రభాతవార్త:**

మెదక్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో నేడు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ ఉపాధ్యాయులు అర్చన, రజని, రోజా మరియు ఛాత్రోపాధ్యాయులందరికి ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో డీఈవో గా అహద్, ఎంఈఓ గా ఆహర్జిత్ గౌడ్, హెచ్ఎంగా భరత్ వ్యాయామ ఉపాధ్యాయునిగా శ్రవణ్ ఉపాధ్యాయులుగా మహిక, సుమేర, సహర్షిత, శృతి, సుమతి, స్పందన, సాత్విక్ లు పనిచేయడం జరిగింది. ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి ఉపాధ్యాయులు బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి

**-ప్రముఖ న్యాయవాది మఠం విశ్వనాథ్‌స్వామి**

**నారాయణఖేడ్, మార్చి 11, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం, పాఠశాల వసతుల కల్పనకై దాతల సహకారం అందించాలని ప్రముఖ న్యాయవాది నాగ్దర్ వాస్తవ్యులు విశ్వనాథ్ స్వామి అన్నారు. బుధవారం పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా చంద్రశేఖర్ ఆచార్య కోరిక మేరకు 10వ తరగతి లోని 169 మంది విద్యార్థులకు 20 వేల విలువ కలిగిన పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను గత ఐదు సంవత్సరాలుగా నాగ్దర్, ర్యాకల్, కడపల్ జడ్పిహెచ్ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి పరీక్ష సామాగ్రి అందజేస్తున్నానన్నారు. విద్యార్థులు తల్లి దండ్రుల ఆశయ సాధన కోసం నిరంతరం బాగా చదివి అభివృద్ధి సాధించాలన్నారు. నారాయణఖేడ్ ప్రాంతవాసులు హైదరాబాదులో ఇతర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ తమ మాతృభూమికై తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మన్మథ కిషోర్, ఉపాధ్యాయులు యాదగిరి, రాజశేఖర్, చంద్రశేఖర్ ఆచార్య, దన్సింగ్, రాజయ్య, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందచేసిన సర్పంచి

**చౌటకూరు, మార్చి 11, ప్రభాతవార్త:**

విద్యార్థులు క్రమ శిక్షణతో తమ లక్ష్యాన్ని ఎంచుకుని విద్యను అందుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ఖాయమని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, మండలంలోని బిమ్మారెడ్డిగూడెం సర్పంచ్ జైపాల్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని బొమ్మారెడ్డి గూడెం గిరిజన ఆశ్రమ బాలుల పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకుని వార్షిక పరీక్షలు రాసేందుకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందచేసి ఆల్ ద బెస్ట్ చెప్పారు. 8వవార్డు సభ్యురాలు స్రవంతి గణపతి ఆధ్వర్యంలో భూమ్‌రెడ్డిగారి బాల్‌రెడ్డి జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్‌లను అందచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రజినిగోపాల్, విశ్రాంత జిల్లా అధికారులు ఖోల విఠల్, గోవింద్‌రావు, మెదక్ జిల్లా ఎక్సైజ్ డిటిఎఫ్ సిఐ గోపాల్, ఆత్మ కమిటి డైరెక్టర్ రాములునాయక్, బాల్సింగ్, మాజీ సర్పంచ్ మమత రఘునాయక్, వార్డు సభ్యులు గోపాల్, సుభాష్, మేనక గణేష్, విగేష్, బాబులాల్, శివాజీ, కిట్టు, ఉపాధ్యాయులు విగేష్, రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

**పాపన్నపేట, మార్చి 11, ప్రభాతవార్త:**

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరేందుకు యంగ్‌స్టార్ ఫౌండేషన్ సహకారం ఎంతగానో ఉంటుందని ఫౌండేషన్ సభ్యులు రాగి వనజ, సౌమ్యలు అన్నారు. బుధవారం పాపన్నపేట మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల 10వతరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్లు, స్టేషనరీ అందజేశారు. ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు యంగ్‌స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60మంది విద్యార్థులకు ఈప్యాడ్‌లు అందజేస్తున్నట్లు యంగ్‌స్టార్ ఫౌండేషన్ సభ్యులు రాగి వనజ, సుమన, సౌమ్య, రాణి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భుజాత, ఉపాధ్యాయులు వేణుగోపాల్, దత్తురావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దగాపడ్డ రైతులను గందరగోళానికి గురిచేయవద్దు

**మునిపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

ధరణి పోర్టల్‌తో దగాపడ్డ రైతులను గందరగోళానికి గురిచేయవద్దని ఇబ్రహీంపూర్ సర్పంచి అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మద్ యాసిన్‌లు బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. బుధవారం మునిపల్లి మండలం బుధేరా చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపిపి రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపిటిసి పాండులతో కలిసి మాట్లాడారు.

ఇబ్రహీంపూర్‌లోని సగం సర్వే నెంబర్లు వక్ఫ్ పేరిట వున్నట్టు, దీనితో రైతులకు భూములు రిజిస్ట్రేషన్ చేయడానికి ఇబ్బందులకు గురవుతున్నట్టు తాము మంత్రి దామోదర రాజ నర్సింహ దృష్టికి తీసుకెళ్ళినట్టు వారు తెలిపారు. ఈ విషయమై వక్ఫ్‌బోర్డు, కలెక్టర్, ఆర్డీఓలతో మంత్రి మాట్లాడారని, త్వరలో సమస్య పరిష్కారం కానుందన్నారు. ఈసమస్యకు బిఆర్ఎస్ ప్రభుత్వ మే కారణమన్నారు. 2018 సంవత్సరంలో ఏర్పడ్డ ధరణిలో ఇబ్రహీంపూర్ భూములు వక్ఫ్‌భూములుగా తప్పుగా నమోదయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. తమ గ్రామంలో గరిష్ఠంగా 500ఎకరాల కంటే ఎక్కువ భూములు లేవని, ధరణి ప్రకారం 2వేల ఎకరాలు వక్ఫ్‌భూములు వున్నట్టు తప్పుగా నమోదు అయ్యాయని వారు తెలిపారు. ఇది తమ గ్రామానికి సంబంధించిన డేటా కాదని వారు స్పష్టం చేశారు. అప్పటి మంత్రి హరీశ్‌రావు హయాంలో సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం ఇబ్రహీంపూర్‌కు సంబంధించిన వక్ఫ్‌భూములు తమగ్రామం పేరుతో నమోదైనట్టు ఆరోపించారు. 2018 సంవత్సరానికి ముందు ఎలాంటి ఆటంకాలు లేకుండా భూముల అమ్మకాలు, కొనుగోలు జరిగాయన్నారు. బిఆర్ఎస్ తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తో తమభూములకు గ్రహణం పట్టిందన్నారు. ఈవిషయంపై స్థానిక బిఆర్ఎస్ నాయకులు న్యాయంచేయాలని మాజీమంత్రి హరీష్‌రావును కలవడం గొడ్డలివద్దకు చెట్టువెళ్లిన చందంగా వుందన్నారు. మంత్రి దామోదర కృషితోనే త్వరలో ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోహియోద్దీన్, బుధేరా, గోప్లారం సర్పంచులు మల్లేశం, మల్లేశ్‌యాదవ్, నాయకులు రహీం, రాజు, షేక్ అలీ పాల్గొన్నారు.

## బొల్లారం 272 డివిజన్‌లో బిజెపిలోకి భారీ చేరికలు

**జిన్నారం, మార్చి 11, ప్రభాతవార్త:**

బొల్లారం జిహెచ్ఎంసి 272 డివిజన్ పరిధిలోని వినాయకనగర్ కాలనీకి చెందిన లక్ష్మీదేవి, ఆమె కుమారుడు, తన బృందంతో కలిసి సుమారు 100 మంది కార్యకర్తలతో మంగళవారం సాయంత్రం బిజెపి నాయకులు కెజిఆర్, ఆనంద్, కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌చారి జనరల్ సెక్రెటరీ అఖిల్, అరుణ్, విష్ణుచారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీని పాతపద్ధతిలోనే కొనసాగించాలి

**-మార్చి 20న కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్**



కూలీల అవస్థలను తెలుసుకుంటున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్

**పుల్‌కల్, మార్చి 11, ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం చట్టాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని, విబిజి రాంజీ చట్టాన్ని, విద్యుత్ చట్టాలను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని శివంపేట్, చెక్రాల గ్రామాల్లో ఉపాధిపని ప్రదేశాలను పర్యటించారు. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని జిఓలు ఉన్నా పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి పాతపద్ధతిలో పని కొనసాగేలా చూడాలని లేకుంటే మార్చి 20న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తామని జయరాజు హెచ్చరించారు.

## ఆధునిక పద్ధతితో సాగుచేస్తే అధికలాభాలు

**-జిల్లా వ్యవసాయాధికారి దేవికుమార్**

**కౌడిపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:**

ఈరోజు కృషి విజ్ఞానకేంద్రం తునికిలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్యం సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో రైతు శాస్త్రవేత్త పరస్పర సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి దేవికుమార్ రైతులు ఆధునిక పద్ధతులు వినియోగించి సాగుచేసి అధికలాభాలని పొందాలి అన్నారు. శాస్త్రవేత్తలు పరిశోధనాసంస్థలు అభివృద్ధిచేసిన కొత్త సాంకేతికతల గురించి వివరించడం జరిగింది. రాబోయే సీజన్లలో స్థానిక పరిస్థితులకు తగిన టెక్నాలజీ గురించి చర్చించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్, పిడి ఆత్మ రుద్రమూర్తి, టెక్నికల్ ఏడిఏ వినయ్, నర్సాపూర్ ఇంచార్జి సహాయ వ్యవసాయ సంచకులు శ్రీదేవి, కౌడిపల్లి, నర్సాపూర్ మండల వ్యవసాయ అధికారులు, కౌడిపల్లి, నర్సాపూర్ మండల ఈఓలు, ఆత్మా సిబ్బంది, కృషి విజ్ఞాన కేంద్రం అధినేత సీనియర్ శాస్త్రవేత్త, సాంబాజీ, శాస్త్రవేత్త రవి, ప్రతాప్, తెలంగాణ రైతురక్షణసమితి అధ్యక్షుడు చంద్రశేఖర్, కౌడిపల్లి నర్సాపూర్ మండల రైతులు పాల్గొన్నారు.

## గతప్రభుత్వ పాలనలో కుంటుపడిన అభివృద్ధి

**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు**

**రామాయంపేట, మార్చి 11, ప్రభాతవార్త:**

రామాయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు గాను తనవంతు కృషిచేస్తానని, గత పాలకుల 10 ఏళ్ల పాలనలో రామాయంపేట పూర్తిగా అభివృద్ధిలో కుంటుపడిందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. బుధవారం రామాయంపేట మున్సిపల్ నూతనంగా ఎన్నికైన పాలకవర్గ మొట్టమొదటి సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్యానాగరాజు అధ్యక్షతన నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు. ఈ సమావేశాన్ని పురస్కరించుకొని నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్థానిక మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ సమావేశంకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు. సర్వసభ్య సమావేశాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్యానాగరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నవనీతగణేష్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రావణ్, మున్సిపల్ మేనేజర్ రఘువరన్‌తోపాటు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రంగంపేట ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

**-మెదక్ జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి**

**కొల్చారం, మార్చి 11, ప్రభాతవార్త:**

కొల్చారం మండలం రంగంపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులు రచించిన వెలుగురేఖలు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో మెదక్ జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు. మెదక్‌జిల్లా కొల్చారంమండలం రంగంపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన, సుమారు 72మంది విద్యార్థులు రాసిన వెలుగు రేఖలు, బడిపిల్లల కవిత్వం, పుస్తక ఆవిష్కరణసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి, మండల విద్యాధికారి ఉమారాణి హాజరై ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి వెలుగురేఖలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యాధికారిని పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అరిగే విజయ్‌కుమార్, ఉపసర్పంచి చిట్కుల సురేష్, తెలుగు ఉపాధ్యాయులు నరేష్‌చారి, గిరిజ, నాగరాణి, పిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## యాప్ పనిచేయలేదు.. కూలీ దొరకలేదు..

**చిన్నశంకరంపేట, మార్చి 11, ప్రభాతవార్త:**

సాంకేతిక సమస్యలతో ఉపాధిహామీ కూలీలకు తీరని నష్టం వాటిల్లుతుందని సూరారంగ్రామ ఉపాధిహామీ కూలీలు వాపోయారు. బుధవారం ఉపాధిహామీ పనిప్రదేశానికి వెళ్లగా ఎన్.ఎం.ఎం.ఎస్. యాప్‌లో కూలీల ఫోటోలను యాప్ అనుమతించకపోవడంతో 70మంది కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి పనులకు అనుమతించలేదు. దీంతో కూలీలు నిరసన వ్యక్తంచేశారు. పాత పద్ధతి ద్వారానే కూలీలకు పనులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

## వైభవంగా పెద్దమ్మతల్లి వార్షికోత్సవాలు

**చిన్నశంకరంపేట, మార్చి 11, ప్రభాతవార్త:**

మండలపరిధి కాజాపూర్ బుధవారం పెద్దమ్మతల్లి దేవాలయ ఐదవ వార్షికోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తామని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం గ్రామదేవతలకు బోనాలు, శుక్రవారం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం, బోనాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## ఉమ్మడి పుల్కల్ మండలంలో సామాజిక తనిఖీ

**పుల్కల్, మార్చి 11, ప్రభాతవార్త:**

ఉమ్మడి పుల్కల్ మండలానికి సంబంధించి 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక రైతువేదికలో నిర్వహించడం జరిగింది. ఈప్రజావేదికకు ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి బాలరాజు పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా గత సంవత్సరం ఒకటి ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వరకు ఉమ్మడి పుల్కల్ మండలంలో జరిగిన పనులను తనిఖీ బృందం వారు గ్రామాలలో సర్వే నిర్వహించి ఈరోజు ప్రజావేదికలో చదివి వినిపించడం జరిగింది. ఉపాధిహామీ పథకం ద్వారా అన్నిగ్రామాలలో పనులు సక్రమంగా నిర్వహించి కూలీలకు ఎప్పటికప్పుడు పనులు కల్పిస్తూ 100 రోజులు పూర్తిచేయాలని తెలిపారు. కొన్నిగ్రామాలలో ప్రజలనుంచి జాబ్‌కార్డు కోసం దరఖాస్తులు, అలాగే కొత్త జాబ్‌కార్డు కోసం దరఖాస్తులు వస్తే గ్రామాలలో వెంటనే వారికి జాబ్‌కార్డులు జారీ చేయాలని ప్రిసైటింగ్ అధికారి సూచించారు. ఉపాధిహామీ పథకం అమలులో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడివో ఆనందమేరి, విజిలెన్స్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఏఈ పంచాయతీరాజ్ శశి కుమార్, ఎపిఓ సంతోష్, ఎస్ఆర్పి కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగులను దగా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**-బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

**రామచంద్రాపురం, మార్చి 11, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం టిజిపిఎస్సీ కార్యాలయంలో చైర్మన్ బుర్ర వెంకటేశంను మర్యాద పూర్వకంగా కలుసుకుని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డి బిస్వాల్ కమిటీ అని తరుచూ ప్రస్తావించేవారని, అధికారంలోకి వచ్చాక రేవంత్‌రెడ్డికి బిస్వాల్ కమిటీ గుర్తుకురావడంలేదని విచారం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుద్యోగుల సమస్యలను మండలిలో ప్రస్తావిస్తామని, నిరుద్యోగుల గొంతుక అవుతానన్నారు. వచ్చే బడ్జెట్‌లో నిరుద్యోగుల సమస్యలపై మండలిలో ప్రస్తావిస్తామన్నారు.

## ఇసుక వేలంతో రూ.4లక్షల 15వేల ఆదాయం

**పాపన్నపేట, మార్చి 11, ప్రభాతవార్త:**

సీజ్ చేసిన ఇసుక వేలం ద్వారా 4లక్షల 15వేల 935 రూపాయల ఆదాయం రెవెన్యూశాఖకు సమకూరినట్లు తహసీల్దార్ సతీష్ పేర్కొన్నారు. బుధవారం మండలపరిధిలోని గాజులగూడెంలో కొన్నిరోజుల క్రితం రెవెన్యూ అధికారులు మంజీరానది నుంచి అక్రమంగా పోగుచేసిన ఇసుకను తహసీల్దార్ సిబ్బంది సీజ్ చేసిన విషయం పాఠకులకు విదితమే. బుధవారం గాజులగూడెంలో బహిరంగ వేలం 711 క్యూబిక్ మీటర్ల ఇసుకగా గుర్తించి ఒక్క క్యూబిక్ మీటర్‌కు 522రూపాయలుగా నిర్ధారించి తహసీల్దార్ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామానికి చెందిన ప్రతాప్‌గౌడ్ 4లక్షల15వేల935రూపాయలకు పాడి కైవసం చేసుకున్నట్లు తహసీల్దార్ సతీష్ తెలిపారు.

## హోటళ్ళు ఆకస్మికతనిఖీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

**రామాయంపేట, మార్చి 11, ప్రభాతవార్త:**

రామయంపేట పట్టణంలోని పలు హోటళ్లను మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్యానాగరాజు ఆకస్మికతనిఖీ చేశారు. ఆమెతోపాటు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు దీనిలో పాల్గొని, హోటళ్లలో నిల్వ ఉంచిన వ్యర్థాలను పారవేశారు. ఇష్టారాజ్యంగా ఆహారపదార్థాలు కల్తీచేస్తే ఊరుకోమని ఈసందర్భంగా లావణ్య హెచ్చరించారు. ఇకమీద ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటామని స్పష్టంచేశారు. ప్రజాపాలనలో భాగంగానే ఈతనిఖీలు ముమ్మరం చేసినట్లు లావణ్యానాగరాజు పేర్కొన్నారు. ఆమెవెంట మున్సిపల్ కమిషనర్ శ్రావణ్, మేనేజర్ రఘువరన్, సిబ్బంది, మెప్మా ఆర్పీలు ఉన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**-ఐద్వా జిల్లా కార్యదర్శి నాయిని లలిత**

**అమీన్‌పూర్, మార్చి 11, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం బీరంగూడ కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డ్స్ పట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నాయిని లలిత మాట్లాడుతూ సామాన్యులపై భారం పడేవిధంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. నిత్యావసర సరుకుల ధరలతో నిత్యం పేదలు కొనుగోలు చేయలేక పస్తులు ఉంటున్న క్రమంలో గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన చెందారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఆమె డిమాండ్‌చేశారు. నిరసన కార్యక్రమంలో ఐద్వా మహిళాసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లేశ్వరి, పద్మావతి, శివ, పార్వతి, సుజాత, లక్ష్మి, సరస్వతి, మాధురి, సుకన్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జీవశాస్త్రం ద్వారా ఉజ్వల భవిష్యత్తు

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్**

**నర్సాపూర్, మార్చి 11, ప్రభాతవార్త:**

జీవశాస్త్రం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ హుస్సేన్ అన్నారు. నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీవశాస్త్రం బోధిస్తున్న అధ్యాపకుడు డాక్టర్ బి.సురేష్‌కుమార్ ఐఐటి మద్రాసులో జీవశాస్త్ర నిపుణుడిగా జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహిస్తూ బయోటెక్నాలజీ అంశాల్లో ఆధునిక బోధన పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించుకొని బుధవారం కళాశాలకు వచ్చిన సందర్భంగా ఆయనను ప్రిన్సిపాల్ హుస్సేన్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాలన హుస్సైన్ మాట్లాడుతూ తమ కళాశాలకుచెందిన అధ్యాపకుడు సురేష్‌కుమార్ జీవ శాస్త్ర నిపుణుడిగా జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించడం తమ కళాశాలకు ఎంవతో గర్వంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు తిరుమలరెడ్డి నాగేందర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సమీరా నజ్మీన్, అనిత, రవికుమార్, రమేష్, హరిఫ్, శ్రీనివాస్, హేమలత, మహేందర్‌రెడ్డిలు అభినందించారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ

**కౌడిపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:**

కౌడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల సర్పంచుల ఫోరం జిల్లా ఫోరం ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణగౌడ్ జిల్లా యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యువనేత కౌడ శ్రీనివాస్‌గుప్తా తన సొంతనిధులతో విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితాదేవి ఉపాధ్యాయ బృందం కృష్ణగౌడ్, శ్రీనివాస్‌గుప్తా, ఉపసర్పంచ్ శ్వేతామల్లికార్జునగౌడ్‌లను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజ్, వార్డు సభ్యులు దేవేందర్, నందిని ట్రేడర్స్ ప్రొప్రైటర్ రాగుల భూమయ్య, యువ నాయకులు వెంకటేష్‌గుప్తా, కుర్మ లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీడ్కోలు సమావేశం...

**పాపన్నపేట, మార్చి 11, ప్రభాతవార్త ః**

మండల కేంద్రమైన పాపన్నపేట తో పాటు మండల పరిధిలోని మల్లంపేట, కొత్తపల్లి గ్రామాలలో బుధవారం రోజు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఇందులో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాపన్నపేట కొత్తపల్లి మల్లంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, వేణుగోపాల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు మల్లంపేట పాఠశాలకు దాతగా వ్యవహరిస్తున్న సాయినాథ్ రావు ను ఆ పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**-ప్రధానోపాధ్యాయురాలు పద్మజ**

**రామాయంపేట, మార్చి 11, ప్రభాతవార్త:**

ప్రతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తమ జీవితంలో అనుకున్న లక్ష్యాలు సాధించాలని అక్కన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అన్నారు. బుధవారం జడ్పీహెచ్ఎస్ అక్కన్నపేట పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల మధ్యలో నాలుగేసి రోజుల చొప్పున ఇచ్చిన సెలవులను సద్వినియోగం చేసుకుంటు మంచి ఫలితాలు సాధించాలన్నారు.

## జిల్లాలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**-బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్**

**నర్సాపూర్, మార్చి 11, ప్రభాతవార్త:**

మెదక్ జిల్లాలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు గాను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు కోటా కింద 2 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు అయ్యాయని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ తెలిపారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు మెదక్ జిల్లాకు 2కోట్ల 40లక్షల రూపాయల నిధులు మంజూరుచేశారని తెలిపారు. ఈ నిధులను జిల్లాలోని పలు గ్రామాలలో సిసి రోడ్డు, ఇతర గ్రామ అభివృద్ధిపనులకోసం కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అభివృద్ధి కోసం నిధులు ఇచ్చినందుకు గాను ఎంపి రఘునందన్‌రావుకు బిజెపిపార్టీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్‌తో పాటు బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేష్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, బిజెపి సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి రాములునాయక్, మండల అధ్యక్షులు నీలి నగేష్, పడిగే దాసు, పెద్దపులి రవి, నగేష్‌గౌడ్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మదాస్ రాణి, జిల్లా నాయకులు, మండల ప్రధానకార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రత్యేక వైద్యశిబిరం

**కొల్చారం, మార్చి 11, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బుధవారం కొల్చారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో వివిధవిభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలు అందించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రేయ, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ వైష్ణవి, కంటి నిపుణురాలు డాక్టర్ రవళి, ఆర్థోపెడిక్ వైద్యురాలు డాక్టర్ వర్ష, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాఘవేందర్, డెంటల్ వైద్యుడు డాక్టర్ రాజశేఖర్ పాల్గొని రోగులను పరీక్షించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో మొత్తం 215 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న కొంతమందిని మెరుగైన చికిత్స కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ వైద్యశిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించి శిబిరం నిర్వహణపై పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రమేష్‌నాయక్, ఎంపీహెచ్ఈఓ ఎస్. మదన్మోహన్, సూపర్వైజర్లు మార్తా, యేసుమని, శాంతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-డిఆర్డిఓ శ్రీనివాస్**

**నర్సాపూర్, మార్చి 11, ప్రభాతవార్త:**

"గ్రామంలో ప్రతినిత్యం పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామాన్ని ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్‌తో కలిసి డిఆర్డిఓ శ్రీనివాస్ సందర్శించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఓహెచ్ఎస్ఆర్ క్లీనింగ్, పెన్షన్ పంపిణీని పరిశీలించారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్నారులకు పౌష్టికారం అందిస్తున్నారా అని అంగన్‌వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి అనారోగ్యం దరిచేరదని అన్నారు. మనిషికి ఆరోగ్యం పరిశుభ్రం ముఖ్యమని, అందరు చుట్టుపక్కల పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గుండె శివకుమార్, కార్యదర్శి షాహిన్ సుల్తానా, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రీబాయిపూలే వర్ధంతి

**అల్లాదుర్గం, మార్చి 11, ప్రభాతవార్త:**

ఆధునిక భారత చరిత్రలో ధృవతారగా నిలిచిన మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయిపూలే వర్ధంతి సందర్భంగా అల్లాదుర్గం మండలం గడిపెద్దాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ నాయకులు పలువురు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బహుజనపార్టీ నాయకులు మాట్లాడుతూ, ఆడపిల్లల విద్యాభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప సంస్కర్తగా సావిత్రీబాయిపూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఆమె ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, మహిళాసాధికారత కోసం ఆమె చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సావిత్రీబాయిపూలే సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.

## పదవతరగతి పరీక్షల్లో ఉత్తమఫలితాలు సాధించాలి

**-సర్పంచి గుండె శివకుమార్**

**నర్సాపూర్, మార్చి 11, ప్రభాతవార్త:**

నర్సాపూర్ పదవతరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి పేరుప్రతిష్ఠలు తీసుకురావాలని పెద్దచింతకుంట సర్పంచ్ గుండె శివకుమార్ అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు ఆయన పరీక్షలకు ఉపయోగపడే సామగ్రిని స్థానిక యువకుడు రాకేష్‌గౌడ్ సహకారంతో సర్పంచ్ చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీచేశారు. అనంతరం పాఠశాల స్థాయిలో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనను గ్రామస్థులతో కలిసి సందర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్లాస్టిక్ రహిత సమాజం వనమహోత్సవానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు చేయగా వాటినిచూసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాజ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాస్త్రంపై విద్యార్థులకు అవగాహన

**హుస్నాబాద్ రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:**

హుస్నాబాద్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ స్కూల్‌కు చెందిన 8,9వ తరగతి విద్యార్థులు విద్యాపర్యటనలో భాగంగా బుధవారం వరంగల్‌లోని ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మెడికల్ ల్యాబొరేటరీకి తీసుకెళ్లి అక్కడ జరిగే వివిధ రకాల వైద్య పరీక్షలు, ఆధునిక పరికరాల పనితీరును వైద్యులు వివరించారు.


తడి, పొడిచెత్తపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న చందన రవీందర్

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్

**గజ్వేల్, మార్చి 11 (ప్రభాతవార్త):** 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 6వ రోజు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో బుధవారం తడి,పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో పాటు వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, కమిషనర్ వెంకటగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయిని సత్యలక్ష్మి యాదగిరి, స్వప్న సురేష్, గుంటుకు లక్ష్మిశ్రీనివాస్, మామిడి శ్రీధర్, కామిని మురళి, రొట్టెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మామిడి శంకర్, హనుమంతరెడ్డి, తాళ్ల నాగరాజు, శంకరప్ప, ఎర్రవాడ బాలకృష్ణ, శంభుగారి ప్రశాంత్, శివ, వేణు, గుంటుకు నర్సింలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొనగారి రాజు, గాజుల శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్‌లో హోరాహోరీగా కుస్తీ పోటీలు


కుస్తీపడుతున్నమల్లయోధులు(సర్కిల్‌లోబహుమతినిఅందజేస్తున్న దృశ్యం)

**టేక్మాల్, మార్చి 11, ప్రభాతవార్త:** టేక్మాల్‌లో దుర్గమ్మ, పోచమ్మ జాతర ఉత్సవాల్లోన భాగంగా కుస్తీ పోటీలను నిర్వహించారు. ప్రతి ఏట హోళీ పండుగ తర్వాత ఐదవ రోజు నుంచి ఐదు రోజుల పాటు దుర్గమ్మ, పోచమ్మ జాతర ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజున బోనాలు, రెండవ రోజున బండ్ల ఊరేగింపు, మూడవ రోజున బండి శిడి కార్యక్రమాలను నిర్వహించారు. నాల్గవ రోజైన బుధవారం ఉదయం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం నుంచి కుస్తీపోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలకు రాష్ట్రంలోని పలు జిల్లాలతోపాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుంచి మల్లయోధులు హాజరయ్యారు. కేరింతల మధ్యన ఉత్సాహంగా జరిగిన ఈ పోటీల్లో మల్లయోధులు తలపడ్డారు. వివిధ కేటగిరిలో గెలుపొందిన మల్లయోధులకు నగదు బహుమతులను అందజేశారు.

## మేదినిపూర్‌లో బాల మేళ


మేదినిపూర్ రైతు వేదికలో నృత్యం చేస్తున్న బాలలు

**కొండపాక, మార్చి 11, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల పరిధిలోని మేదినిపూర్ రైతువేదికలో బుధవారం అంగన్‌వాడి కేంద్రం అధ్వర్యంలో బాలమేళ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించి ఆటపాటలు, ముద్దులొలికే మాటలు సందర్శకులను అలరించాయి, చిన్నారుల సృజనాత్మకతను వెలికితీసేలా ఏర్పాటుచేసిన చార్టులు, బొమ్మల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంగన్‌వాడీ టీచర్లు తల్లులకు పౌష్టికాహారం పరిశుభ్రత, పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, అయాలు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం


మాట్లాడుతున్న న్యాయమూర్తి కవితాదేవి

**జహీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** డిడిఎస్ మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పట్టణంలోని కేఫ్ ఎత్నిక్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జ్ కవితాదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి మహిళ చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. అంతకుముందు పట్టణంలోని జాతీయ రహదారిపైగల కుమార్ హోటల్ నుంచి సభ ప్రాంగణం వరకు మహిళాలు ర్యాలీగా నినాదాలు చేస్తూ చేరుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలితా కుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తకాపు శిరీషరెడ్డి, డిడిఎస్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ దివ్య, డిడిఎస్ మహిళా సంఘం మహిళలు అనురాధ, అడ్మినిస్ట్రేటర్ మాణిక్యం పాల్గొన్నారు.

## ఇంటికి దారి ఇవ్వాలని సబ్ కలెక్టర్‌కు వినతి

**సిర్గాపూర్, మార్చి 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జ్యోవాలా తండా పరిధిలోని సర్వే నంబరర్ 42లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే ఆపేయాలని గ్రామానికి చెందిన పరశురాం డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు పరశురాం ఫిర్యాదు చేసి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని పలుమార్లు ఎంపిడిఓ, పంచాచతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. 35 సంవత్సరాల క్రితం గ్రామస్థుల రాకపోకల కోసం 18 మీటర్ల వెడల్పుతో పంచాయితీ రహదారి కోసం వదిలిన భూమిని మాజీ సర్పంచ్ చరణ్ నాయక్ అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. జిల్లా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న పరశురాం

# బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మంత్రి పొన్నం ప్రభాకర్


బంజారాలతో కలిసి నృత్యం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ టౌన్, మార్చి 11, ప్రభాతవార్త :** ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ ఐక్యంగా జీవిస్తున్న బంజారా సమాజం దేశానికి ఆదర్శమని, వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని బంజారా భవన్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ బంజారా సాంప్రదాయం ప్రకారం నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. అనంతరం బంజారా మహిళలు, యువకులతో కలిసి బంజారా సంప్రదాయ నృత్యంలో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుమారు 287 సంవత్సరాల క్రితం అనంతపురం ప్రాంతంలో జన్మించిన సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతిని ఏకం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన ఆశీస్సులతో అందరి సంక్షేమం కోసం పనిచేస్తానని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 12 కోట్ల మంది బంజారాలు ఒకే భాష, సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ ఐక్యంగా జీవించడం గొప్ప విషయమని కొనియాడారు. వచ్చే సంవత్సరం నుంచి ఫిబ్రవరి 15న హుస్నాబాద్ పట్టణంలో సంత్ సేవాలాల్ జయంతిని ప్రభుత్వ పరంగా మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న బంజారా భవన్ నిర్మాణాన్ని పూర్తి చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా సంఘ ఐక్యతతో సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ప్రభుత్వం జిల్లా సరిహద్దులను పునర్వ్యవస్థీకరించినప్పుడు హుస్నాబాద్ ప్రాంత ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్‌కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్యతో పాటు బంజారా నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

## విద్యార్థులను చితకబాదిన లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాలి

**హత్నూర మార్చి 21 ప్రభాతవార్త:** హత్నూర మండలం తురకల ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రత్నపురి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాలేజ్ ఆఫ్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను చితకబాదిన లెక్చరర్‌పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలంటూ వివిధ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం కళాశాల ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. విద్యార్థి సంఘాల నాయకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు వారి బంధువులు కళాశాల వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టడంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి బాధ్యుడైన లెక్చరర్ పై, కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. యాజమాన్యం తమ ముందుకు వచ్చి సంజాయిషీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. జిన్నారం సీఐ బాల్ రెడ్డి హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డిలు, సిబ్బందితో కాలేజీ వద్దకు చేరుకొని విద్యార్థులను నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు యాజమాన్యం ప్రతినిధి దాట్ల విద్యార్థి సంఘ సంఘం నాయకులతో మాట్లాడుతూ విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయిని విధుల్లో నుంచి తొలగిస్తామని, శాఖవర శాఖ పరమైన చర్యలకు పోలీసులకు సహకరిస్తామని ఇలాంటి చర్యకముందు జరగకుండా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఇందు లో ఎలాంటి సందేహాలకు ఆస్కారం లేదని జిన్నారం సిఐ ఆందోళనకారులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్‌ఓసి అందజేత

**చిన్నకోడూరు, మార్చి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దకోడూరు గ్రామానికి చెందిన మోతే ఐలేష్ చెట్టుపై నుంచి పడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా బుధవారం సర్పంచ్ సామల సునీత మధు ఆధ్వర్యంలో బాధితులకు రూ.2లక్షల ఎల్‌ఓసి అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ముత్తి మహేష్‌గౌడ్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు రెడ్డి విద్యాసాగర్‌రెడ్డి, గడిల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో త్వరలో ఉద్యాన టెక్నాలజీ సమాచార కేంద్రం ఏర్పాటు

**ములుగు, మార్చి 11 (ప్రభాతవార్త):** రాష్ట్రంలోని ఉద్యాన రైతులకు అధునాతన శాస్త్రీయ సలహాలు, సూచనలు అందించేందుకుగానూ ఉద్యాన టెక్నాలజీ సమాచార కేంద్రాన్ని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంతో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఉప కులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రముఖ వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ దిలీప్ ఉద్యాన వర్సిటీని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు విస్తరణ సేవలు మరింత బలోపేతం చేయడానికి ఈ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటలో టోన్ టెక్నాలజీని పంటల చీడ, పీడల నియంత్రణ ద్వారా దిగుబడి నాణ్యత పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దిలీప్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, డీన్ చీనానాయక్, డి.లక్ష్మీనారాయణ, డాక్టర్ సురేష్‌కుమార్, శ్రీనివాసన్, వీరాంజనేయులు, సునందిని, ప్రొఫెసర్లు, అధికారులు పాల్గొన్నారు.


ఉద్యాన వర్సిటీని సందర్శిస్తున్న ప్రముఖ వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ దిలీప్


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనుల పరిశీలన

**బెజ్జంకి, మార్చి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దాచారం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ పరిశీలించారు. రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మానసరాజేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో పిఆర్ డిఈ వెంకటాచారి, ఎఈ తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ దీటి బాలనర్సు, పంచాయతీ కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు అశోక్, మహేష్, సతీష్,వనిత తదితరులు పాల్గొన్నారు.

## తిథి, నక్షత్ర, గ్రహాల కదలికలు తెలిపేదే పంచాంగం

### -గజ్వేల్ సిఐ రవికుమార్

**గజ్వేల్ టౌన్, మార్చి 11 (ప్రభాతవార్త):**
తిథి, నక్షత్ర, గ్రహాల కదలికలు తెలిపేదే పంచాంగం అని గజ్వేల్ సిఐ రవికుమార్ అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని శ్రీమురళీకృష్ణాలయంలో శ్రీ వాసవీ మాత చలివేంద్రం ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ రవికుమార్ మాట్లాడుతూ కాలచక్రాలను క్షుణ్ణంగా తెలపడంలో పంచాంగం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ లింగం, నిర్వాహకులు అంతునూరి శివకుమార్, తోట బిక్షపతి, గోలి సంతోష్, సిద్ధి బిక్షపతి, నంగునూరి సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్, గంగిశెట్టి రవీందర్, బొగ్గుల సురేష్, దూబకుంట మైత్రాములు, మర్యాల శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, ఎన్‌సి.శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, ఆదిమూలం నారాయణ, దూబకుంట శ్రీనివాస్, లచ్చులు, సముద్రాల అమర్నాథ్, లింగం, రామచంద్రం, గుడాల శ్రీనివాస్, దూబకుంట ప్రభాకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్‌లో మట్టి పరీక్ష నమూనాల సేకరణ

**చిన్నకోడూరు, మార్చి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం వ్యవసాయ క్షేత్రంలో మట్టి పరీక్ష నమూనాలు సేకరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనలో భాగంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఎడిఎ పద్మ సమక్షంలో మట్టి నమూనాలు సేకరించారు. ప్రతి గ్రామంలో 10 మట్టి నమూనాలు సేకరించి ఎస్‌టిఎల్ సిద్దిపేటకు పంపించడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని ఎడిఎ పద్మ సూచించారు. రైతులు ఎరువులు, పురుగుల మందులు అధికంగా వినియోగించడంతో భూమి నిస్సారమవుతుందని సేంద్రీయ కర్బనం తగ్గిపోతుందని తెలిపారు. రైతులు భూమి ఆరోగ్యాన్ని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సేంద్రీయ వ్యవసాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జయంత్‌కుమార్, ఎఈవో అశోక్, రైతులు పాల్గొన్నారు.


మట్టి సేకరణ చేస్తున్న ఎడిఎ పద్మ తదితరులు

# హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో వివాదం..!

* భర్తకు అవమానం జరిగిందంటూ కౌన్సిలర్ సుప్రజ ఆవేదన
* బడ్జెట్‌కు చేయి ఎత్తని కౌన్సిలర్ * మంత్రి పొన్నం జోక్యంతో సర్దుమణిగిన వివాదం

**హుస్నాబాద్ రూరల్ , మార్చి 11, ప్రభాతవార్త**
హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన బడ్జెట్ సమావేశం సందర్భంగా చిన్న వివాదం చోటుచేసుకుంది. 18వ వార్డు కౌన్సిలర్ వాల సుప్రజ భర్తను చైర్‌పర్సన్ దండి లక్ష్మి అవమానించారని కౌన్సిలర్ ఆరోపించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశంతో పాటు నూతనంగా నియమితులైన పాలక వర్గానికి ఎమ్మెల్యే, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన కౌన్సిలర్ వాల సుప్రజను భర్త నవీన్‌రావు కార్యాలయం వద్ద దింపేందుకు వచ్చారని, అయితే కార్యాలయం వరకు వచ్చిన కౌన్సిలర్ సుప్రజ తన భర్తను కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలియజేయాలని చెప్పడంతో ఇద్దరూ కలిసి చైర్‌పర్సన్ చాంబర్‌లోకి వెళ్లారు. అయితే అక్కడ చైర్‌పర్సన్ దండి లక్ష్మి కౌన్సిలర్ మాత్రమే లోపలికి రావాలని చెప్పి భర్తను అవమానించారని సుప్రజ ఆరోపించారు. భర్తను మున్సిపల్ కార్యాలయంలోకి రావద్దని చెప్పిన చైర్‌పర్సన్, తన భర్త కొమురయ్యను మాత్రం చాంబర్‌లో ఉంచి ఫొటోలు దిగడం ఎలా సమంజసమని ఆమె ప్రశ్నించారు. బడ్జెట్ సమావేశం ముందే హుస్నాబాద్ విలేకరుల ఎదుట ఆమె తన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్ సుప్రజ బడ్జెట్ ఆమోదానికి చేయి కూడా లేపలేదు. దీనిని గమనించిన మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం ముగిసిన తర్వాత బడ్జెట్ నచ్చలేదా అంటూ చమత్కారంగా ప్రశ్నించారు. అయితే కౌన్సిలర్ సుప్రజ స్పందించలేదు. తరువాత నిర్వహించిన సన్మాన కార్యక్రమంలోనూ ఆమె పాల్గొనకపోవడంతో విషయం గమనించిన మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా కౌన్సిలర్‌కు ఫోన్ చేసి తిరిగి కార్యాలయానికి రప్పించి మాట్లాడి నచ్చజెప్పినట్లు తెలిసింది. ఈ ఘటన హుస్నాబాద్ మున్సిపల్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే మున్సిపల్ పాలకవర్గం అంతా సమన్వయంతో కలిసి పనిచేస్తూ పట్టణాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరంఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.


చైర్‌పర్సన్ చాంబర్‌లో భర్త కొమురయ్యతో ఫొటో దిగిన మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**మిరుదొడ్డి, మార్చి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెప్యాల ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డిఈవోగా బి.నరేష్, ఎంఈవోగా టి.సాత్విక్, హెచ్‌ఎంగా భవిష్య,సింధూజ, కరుణశ్రీ, గౌతమ్ కృష్ణ వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, కిష్టారెడ్డి, లోకేష్, చంద్రశేఖర్,స్వప్న,చంద్రమౌళి, జయశ్రీ, రజని పాల్గొన్నారు.

**చిన్నకిష్టాపూర్ ఎంపిపిఎస్‌లో...**

**కొండపాక, మార్చి 11, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 5వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. పాఠశాల హెచ్‌ఎంగా, టీచర్లుగా, ఎంఈఒగా విద్యార్థులు పాత్రలను పోషించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బండి అశోక్, ఉపాధ్యాయులు సుధారాణి, వెకంటేశం, రేఖ, ప్రశాంత్ గౌడ్, మంగ పాల్గొన్నారు.

**పాలమాకుల ప్రాథమిక పాఠశాలలో...**

**నంగునూర్, మార్చి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాలమాకుల ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిఈవోగా వివేక్, డిప్యూటీ డిఈవోగా శ్రావ్య, ఎంఈవోగా శ్రవణ్‌కుమార్, కాంప్లెక్స్ హెచ్‌ఎంగా హర్షవర్దన్, ప్రధాన ఉపాధ్యాయులుగా శ్రావణి వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుజాత, ఉపాధ్యాయులు ఇందిరా, భాగ్యలక్ష్మీ, ప్రసన్న, ప్రణీత పాల్గొన్నారు.

**పెద్దకోడూరు ఎంపిపిఎస్‌లో...**

**చిన్నకోడూరు, మార్చి 11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దకోడూరు ఎంపిపిఎస్‌లో బుధవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డిఈవోగా దీక్షిత్, ఎంఈవోగా యశ్వంత్, హెచ్‌ఎంగా హారిక, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆనంద, ఉపాధ్యాయులు బైతి భాస్కర్, శివరాణి, శ్రీచరణ, ఎం.కవిత, టి.కవిత, రాధిక, అజంత పాల్గొన్నారు.

**కొల్గూర్ పాఠశాలలో...**

**గజ్వేల్ టౌన్, మార్చి 11 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలిగా నిహారిక, మండల విద్యాధికారిగా ప్రవళిక, ఉపాధ్యాయులుగా ఈశ్వర్, శ్రీజ, కనకలక్ష్మి, సాహితి, అనూష, శ్రావణి, లక్ష్మి, చందు, హర్షవర్ధన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణితారాణి, హరిప్రసాద్, శ్రీనివాస్, శివలింగం, విద్యాసాగర్, జ్యోత్స్న, బాపురెడ్డి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు గుణపాఠం చెప్పినా బిఆర్ఎస్ నాయకుల్లో మార్పు రావడం లేదు


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**బెజ్జంకి, మార్చి 11,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి రెండేళ్ల గడిచిపోతున్నా ఇంకా అధికారంలో ఉన్నామన్న భ్రమలో ఇష్టానుసారంగా రౌడీయిజం తలపించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, బెజ్జంకి ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్యలు మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు గుణపాఠం చెప్పిన బిఆర్ఎస్ నాయకుల తీరులో మార్పు రావడం లేదన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ఎమ్మెల్యే సహాయ సహకారాలతో మండల అభివృద్ధికి కృషి చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ 10 యేండ్ల కాలంలో బెజ్జంకి మండలం అభివృద్ధికి అమడదూరంలో ఉందన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా అర్థం, పర్థంలేని ఆరోపణలు, విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.సమావేశంలో పార్టీ నాయకులు రాములు, సందీప్, రమేష్‌గౌడ్, చంద్రం, మల్లేశం, రమేష్‌గౌడ్, రమేష్, కిషన్,శంకర్, ప్రశాంత్, శంకర్‌గౌడ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన సర్పంచ్

**కొండపాక, మార్చి 11, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల పరిధిలోని తిప్పారం గ్రామానికిచెందిన ముద్దాపూరం సాయిలు ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ అకుల భద్రప్ప బుధవారం సాయిలును పరామర్శించి రూ॥ 15 వేలు ఆర్థిక సహాయం అందించారు. అయన వెంట ఉప సర్పంచనఈసాల నవీన్, వార్డు సభ్యులు కానుగంటి సురేష్, కార్యదర్శి మమత, తదితరులు పాల్గొన్నారు.

**మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం...**

కొండపాక మండల పరిధిలోని రవీంద్రనగర్‌కు చెందిన కోడేల నర్సయ్య మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు, విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ॥ 10 వేలను ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగరావు, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ బూర్గుల సురేందర్‌రావు, అనంతుల నరేందర్, సిద్దులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**కొమురవెల్లి, మార్చి 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదువుతున్న విద్యార్థులకు బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్త్‌లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తేవాలన్నారు. మండలంలో టెన్త్‌లో మొదటి స్థానంలో నిలిచే విద్యార్థికి రూ.11.116, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5116 అందజేశారు. ప్రతి సంవత్సరం లాగే పదో తరగతి 2026-27లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.21,116, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.11,116 బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, హెచ్‌ఎం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**గజ్వేల్, మార్చి 11 (ప్రభాతవార్త):** గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ ఆదివారం నిర్వహించనున్న ఉగాది కవి సమ్మేళనం, పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం అధ్యక్షుడు దేశపతి శంకర్‌శర్మ తెలిపారు. గజ్వేల్‌లోని శ్రీసత్యసాయిబాబా మందిరంలో కవి సమ్మేళనం సాయంత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు, అనంతరం పంచాంగ ఆవిష్కరణ ఉంటుందన్నారు. కవి సమ్మేళనానికి సంబంధించి కవులు మీ పేర్లను, మీతోపాటు తెలిసినవారు ఎవరైనా ఉంటే వారిపేర్లను సంఘ ఉపాధ్యక్షులు రాయారావు విశ్వేశ్వర్‌రావు 9849302525 నెంబర్‌కు పంపించాలని పేర్కొన్నారు. హాస్యబ్రహ్మ డాక్టర్ శంకరనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసే ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ బంధువులందరు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్‌లు అందజేత

**వర్గల్, మార్చి 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చాంద్‌ఖాన్‌మక్త గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు హైద్రాబాద్‌కు చెందిన సురేష్‌కుమార్ రూ.6,200 విలువైన సీలింగ్ ఫ్యాన్‌లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం పాఠశాలకు తాను వచ్చినప్పుడు విద్యార్థుల ఇబ్బందిని గమనించి సీలింగ్ ఫ్యాన్‌లు అందజేసినట్లు తెలిపారు. పాఠశాలకు ఫ్యాన్‌లు అందజేసిన దాత సురేష్‌కుమార్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్‌కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సజనిత బిక్షపతిరెడ్డి, ఉపసర్పంచ్ కనకరాజు, పాఠశాల ఉపాధ్యాయులు సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భవాని మందిరంలో లలితాసహస్రనామ పారాయణం



లలితాసహస్రనామ పారాయణం చేస్తున్న మహిళాభక్తులు

**సదాశివపేట, మార్చి 11, ప్రభాతవార్త:**
బుధవారం ఉదయం 10గంటల నుండి శ్రీరామమందిరం ఎదురుగా ఉన్న భవానీమాత మందిరంలో గత ఒకటిన్నర సంవత్సరాలనుండి మన మహిళా భక్తుల ద్వారా శ్రీలలితాసహస్రనామ పారాయణం 11000 సార్లు సంపూర్తి అయిన సందర్భంగా, శ్రీభవానీమాత ఆలయ ప్రధాన అర్చకులు రవి పంతులు కవితమ్మలచే చండీహోమం నిర్వహించబడింది. అందులో భాగంగా మహిళాభక్తుల ద్వారా 108మహిళల ద్వారా లలితాసహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వందలాదిమంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదంచేశారు.

## కురుమలు ఐక్యంగా కొనసాగాలి

**-కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**

**పుల్‌కల్, మార్చి 11, ప్రభాతవార్త:**
కురుమలు ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ అధ్యక్షులు బూరుగడ్డ పుష్పనగేష్ అన్నారు. మండలపరిధిలోని కోడూర్‌గ్రామంలో మండలస్థాయి కురుమసంఘం సమావేశానికి పుష్పనగేష్, జిల్లా కురుమసంఘం అధ్యక్షులు మల్లయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై కురుమలకు పలుసూచనలు చేశారు. మండలంలో కురుమలు సమష్టిగా ఉంటూ సంఘాన్ని ముందుకునడిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కురుమసంఘం అధ్యక్షులు ముది మాణిక్యం, సర్పంచి పడమటి రమేష్, మండల ఉపాధ్యక్షులు రాజ్, సర్పంచుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అందోల్ కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు సుభాష్, దేవుని బాలరాజ్, అందోల్ నియోజకవర్గ కురుమసంఘం యూత్ అధ్యక్షులు ఇందూరి మోహన్, మండల యూత్ అధ్యక్షులు రవీందర్, కోదూర్ సర్పంచి మల్లేశం, మిన్‌పూర్ ఉపసర్పంచి గోరెళ్ల రమేష్, మాజీ సర్పంచి బాలయ్య, చౌటకూరు మండలాధ్యక్షులు శ్రీశైలం పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

**-జిల్లా పశువైద్యాధికారి వెంకటయ్య**

**చిలిపిచెడ్, మార్చి 11, ప్రభాతవార్త:**
చిలిపిచేడ్ మండలం చిట్కుల్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి వెంకటయ్య, చిట్కుల్ సర్పంచి రాములు, ఉపసర్పంచి, పంచాయతీ సెక్రటరీ తిరుపతి ఆధ్వర్యంలో ప్రారంభించటం జరిగింది. కార్యక్రమంలో మండల డాక్టర్ వినోద్‌కుమార్, సిబ్బంది గట్టయ్య, యాదయ్య, నరసింలు, సతీష్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ కౌన్సిలర్లకు ఘనసన్మానం



ముదిరాజ్ కౌన్సిలర్లను సన్మానిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:**
ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌లుగా ఎన్నికైన ముదిరాజ్ కౌన్సిలర్లను ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో బుధవారం ముదిరాజ్‌సంఘం నెలవారి సమావేశాన్ని నిర్వహించి కౌన్సిలర్‌లుగా ఎన్నికైన 9వవార్డు కౌన్సిలర్ బిల్లిపురం పాండు, 28వవార్డు కౌన్సిలర్ బొగ్గుల సంతోష్‌లను సంఘం నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు టి.శ్రీశైలం, బరూర్ దత్తాత్రిముదిరాజ్, మచ్చేందర్, నాగేష్, రాజానరసింహా, సంగన్న, ప్రభు, శ్రీనివాస్, నర్సింలు, ప్రవీణ్, కృష్ణ, మల్లికార్జున్, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్‌ఎస్‌లో ఘనంగా స్వయంపరిపాలన



జడ్పిహెచ్‌ఎస్‌లో స్వయంపరిపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**చౌటకూరు, మార్చి 11, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా ఎం.నాగరాణి, జిల్లా విద్యాధికారిగా అభిలాష్‌గౌడ్, మండలవిద్యాధికారిగా కె.శ్రావణి, జిల్లాకలెక్టర్‌గా హర్ష ఫాతిమా, ఉపాధ్యాయులు విద్యార్థులు బాధ్యతలు నిర్వహించి తోటి విద్యార్థులు పాఠాలను బోధించారు. పాఠశాలలో 10వతరగతిలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు తోటి విద్యార్థులు బుధవారం వీడ్కోలుపలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎం.అనురాధ 10వ తరగతి విద్యార్థులకు పలుసూచనలు చేశారు.

## మంచినీటిట్యాంక్‌ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

**-పంచాయతీ బాధ్యులకు జడ్పి సిఈఓ ఎల్లయ్య సూచన**



ట్యాంక్ పరిసరాలను పరిశుభ్రం చేయిస్తున్న జడ్పి సిఈఓ ఎల్లయ్య

**అల్లాదుర్గం, మార్చి 11, ప్రభాతవార్త:**
గ్రామాల్లోని ప్రజలకు నిత్యం తాగునీరు అందించే రక్షిత మంచినీటి ట్యాంక్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని జడ్పి సిఈఓ సిహెచ్ ఎల్లయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలపరిధిలోని ముస్లాపూర్ గ్రామాన్ని ఎల్లయ్య బుధవారం సందర్శించి గ్రామంలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రక్షిత మంచినీటి బోరు వద్ద పరిశుభ్రత పనులను పరిశీలించారు. వాటర్ ట్యాంక్ పరిసరాల్లో పేరుకు పోయిన పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్నితొలగిస్తూ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. వాటర్ ట్యాంక్‌లలో బ్లీచింగ్ పౌడర్‌ను సిఈఓ సమక్షంలో కలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ ఎన్.చంద్రశేఖర్, తహసీల్దార్ మల్లయ్య, సర్పంచి పడిగే జ్యోతి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచి ప్రకాష్, గార్లపల్లి మల్లేష్, పారిశుధ్యసిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

**నర్సాపూర్, మార్చి 11, ప్రభాతవార్త:**
పదవతరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచిఫలితాలు సాధించాలని మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజుయాదవ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. అనంతరం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజు యాదవ్ పరీక్షప్యాడ్‌లను ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో పట్టుదలతో చదివి పదవతరగతిలో మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. పంపిణీ కార్యక్రమంలో కౌన్సిలర్ సుధీర్‌గౌడ్, కాంగ్రెస్ ఇలియాస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుఠాణాలో 10వ తరగతి పరీక్షాపత్రాలు



ప్రశ్నాపత్రాలను పోలీసుఠాణాలో భద్రపరుస్తున్న అధికారులు

**సిర్గాపూర్, మార్చి 11, ప్రభాతవార్త:**
మార్చి, ఏప్రిల్ మాసాల్లో జరుగనున్న 10వతరగతి వార్షికపరీక్షలను పురస్కరించుకుని పరీక్షాపత్రాలను నారాయణఖేడ్, సిర్గాపూర్ మండలాల విద్యాధికారులు విశ్వనాథ్, నాగారం శ్రీనివాస్‌లు సెట్-2కు సంబంధించినవి ఆయా పోలీసుస్టేషన్‌లలో భద్రపర్చారు. సిర్గాపూర్ సిఐఎస్ లక్ష్మణ్, డిఓ మహేశ్వర్‌రావ్, కద్పల్ సిఎస్ రమేష్, డిఓ బద్రప్పలకు అప్పగించారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8.30 గంటలకు పోలీసు ఠాణాల నుంచి ప్రశ్నాపత్రాలను పరీక్షాకేంద్రాలకు తరలిస్తారన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసాక జవాబు పత్రాలను నిర్దేశించిన మూల్యాంకన కేంద్రానికి సీల్ చేసి పోస్ట్ ద్వారా పంపుతామన్నారు. నారాయణఖేడ్ డివిజన్‌లోని మనూర్, నారాయణఖేడ్, కంగ్టి, సిర్గాపూర్, కల్హేర్ పోలీసుఠాణాల్లో ఆయా మండలాలకు చెందిన ప్రశ్నాపత్రాలు భద్రపర్చినట్లు అధికారులు వివరించారు.

## హోటళ్లలో పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి



హోటల్‌లో వంటశాలను పరిశీలిస్తున్న మున్సిపల్ సిబ్బంది

**జోగిపేట, మార్చి 11, ప్రభాతవార్త:**
ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు హోటళ్లు, పబ్లిక్ టాయిలెట్లను మున్సిపల్ అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అక్కడ పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. హోటళ్లలో తప్పనిసరిగా వంటశాల నుంచి భోజనంచేసే హాలు వరకు అన్నిచోట్లా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. పరిశుభ్రమైన కూరగాయలనే వండాలని, కుళ్లినవాటిని నిల్వ ఉంచకూడదని తెలిపారు. పబ్లిక్ టాయిలెట్లలో ఎట్టి పరిస్థితుల్లో ఎప్పటికప్పుడు అవసరమైన కెమికల్స్ వాడాలని, లేనిపక్షంలో ప్రజలు అనారోగ్యం బారినపడే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇంఛార్జి ప్రతిమ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జంతువుల సమస్యపై మంత్రికి వినతి

**-హుస్నాబాద్‌లో కోతులు, పందులు, కుక్కల స్వైరవిహారం**

**-మంత్రికి వినితిచేసిన ప్రతిపక్ష నాయకులు**



మంత్రికి వినతి పత్రం అందిస్తున్న నాయకుల దృశ్యం

**హుస్నాబాద్ టౌన్, మార్చి 11, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన కౌన్సిలర్‌ల సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను వివిధ పార్టీలకు చెందిన ప్రతిపక్ష నాయకులు కలిసి పలు సమస్యలను విన్నవించారు. హుస్నాబాద్ ప్రాంతంలో తీవ్రంగా పెరిగిన కోతులు, పందులు, కుక్కల సమస్యపై ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రజలను, రైతులను వాటి బారినుండి రక్షించాలని వారు కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ సమస్యను పరిష్కరించేందుకు కనీసం ఐదుకోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తిచేశారు. నియోజకవర్గవ్యాప్తంగా కోతులబెడద కారణంగా వరిపంట తప్ప ఇతర పంటలు వేయలేని పరిస్థితి ఏర్పడిందని నాయకులు తెలిపారు. పంటల మార్పిడి జరగకపోవడం వల్ల రైతులకు దిగుబడులు కూడా తగ్గుతున్నాయని వారు వివరించారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సహా ఇతర ఆసుపత్రులకు కోతులు, కుక్కల దాడులవల్ల గాయాలై ప్రతి నెల దాదాపు 200మంది పేషెంట్లు వస్తున్నారని, సమస్య తీవ్రతను గుర్తించి తక్షణచర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

మరొకవైపు హుస్నాబాద్ మున్సిపాలిటీలో సిసి రోడ్ల నిర్మాణంపై కూడా వారు ఫిర్యాదుచేశారు. పాతరోడ్లపై మళ్లీ రోడ్లు వేయడం వల్ల రోడ్లు ఇళ్ల కంటే ఎత్తుగామారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లు నిబంధనలకు విరు ద్ధంగా పనులు చేస్తున్నప్పటికీ పట్టణ ఏఈ పట్టించుకోవడం లేదని కూడా మంత్రికి తెలియజేశారు. ఈ సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష నాయకులు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, బిఎస్పీ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్, బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, రైతుసంఘం నియోజకవర్గ నాయకులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, వరియోగుల అనంతస్వామి, గాదాసు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిధులు విడుదలకు మంత్రికి ఎమ్మెల్యే వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, మార్చి 11, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల మంజూరుకోసం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి.సంజీవరెడ్డి తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాట్లు, రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి అంశాల గురించి మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. ప్రజలకు మరింత మెరుగైనసౌకర్యాలు కల్పించడానికి అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు. ఎమ్మెల్యే చేసిన వినతిపై మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి సానుకూలంగా స్పందిస్తూ నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారిస్తుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయడానికి అవసరమైన నిధుల మంజూరుకు తగినచర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# రామవరంలో సౌర విద్యుత్ వెలుగులు



మంత్రి పొన్నం ప్రభాకర్‌ని సత్కరిస్తున్న దృశ్యం

**అక్కన్నపేట, మార్చి 11, ప్రభాతవార్త:**
అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామాన్ని సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేయడంతో గ్రామంలో సౌరవిద్యుత్ వెలుగులు ప్రసరించనున్నాయి. ఈసందర్భంగా గ్రామప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

రామవరం గ్రామసర్పంచి బొమ్మ శ్రీశైలం మాట్లాడుతూ తమ గ్రామాన్ని సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేయడం ఆనందకర విషయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా గ్రామంలోని అన్ని ఇళ్లపై సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అక్కన్నపేట మండలం ఇన్‌చార్జ్ పెద్ద ప్రవీణ్, రైతు ఆత్మ డివిజన్ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ బుర్ర ప్రభాకర్, ఉపసర్పంచి లింగాల కనకయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్, ఎండి బషూర్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సోలార్ ప్రాజెక్ట్ అమలుతో గ్రామంలో విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణతోపాటు గ్రామాభివృద్ధికి కొత్త దశ దొరకనుంది.

## ఉచిత కంటిపొర చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-అందోలు-జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్.క్రిష్ణారెడ్డి**

**జోగిపేట, మార్చి 11, ప్రభాతవార్త:**
ఉచిత కంటిపొర చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందోలు జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్.క్రిష్ణారెడ్డి అన్నారు. బుధవారం జోగిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న రైతుబజార్‌లో శంకర నేత్రాలయం (యుఎస్ఎ)వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటిశుక్ల పరీక్షాశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కాగా బుధవారం మొత్తం 125 మందికి కంటి శుక్లాల పరీక్షలు నిర్వహించగా, ఇందులో ఇద్దరికి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. ఈశిబిరం ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహించనున్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవతో ఈ శిబిరాన్ని జోగిపేటలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు కొశికె రాజశేఖర్, తోట్ల రామక్రిష్ణ, శ్రీనివవాస్, గడ్డి అరున్‌కుమార్, మాజీకౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, కొరబోయిన నాగరాజు, దుర్గేష్, ప్రదీప్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు అల్లె శ్రీకాంత్, సైలాన్, కొట్టాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు సర్పంచి రంజాన్ తోఫాలు

**-పండుగ సందర్భంగా పంపిణీచేసిన సర్పంచి విమలశ్రీనివాస్‌రెడ్డి**

**జహీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచి పట్లోళ్ల విమలశ్రీనివాస్‌రెడ్డి గ్రామంలోని మైనార్టీలకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగోత్సవ్‌లో నల్లవాగు విద్యార్థుల ప్రతిభ

**-ప్రిన్సిపాల్‌చే సన్మానం అందుకున్న విద్యార్థులు**



ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తిరుపతయ్య

**సిర్గాపూర్, మార్చి 11, ప్రభాతవార్త:**
జనవరిలో జరిగిన రంగోత్సవ్ సెలబ్రేషన్ కాంపిటిషన్ 2025-26 ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ కాంపిటిషన్‌లో మండలపరిధిలోని నల్లవాగులోని టిజిఎస్ డబ్లుఆర్‌ఎస్ పాఠశాల విద్యార్థులు తమ సత్తాచాటి బహుమతులను అందుకున్నారు. సత్తాచాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ తిరుపతయ్య ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్మీడియట్‌లో రెండవ సంవత్సరంలో విద్యను అందుకుంటున్న సాయిరామ్ ట్రోఫీతోపాటు మిని ప్రొజెక్టర్, రెండవబహుమతిని పాఠశాలలో 10వతరగతిలో విద్యను ఆర్జిస్తున్న కె.అభయ్‌నాథ్ ట్రోఫితోపాటు బిగ్ క్రికెట్‌కిట్‌లను అందుకున్నట్లు ప్రిన్సిపాల్ తిరుపతయ్య ఒకప్రకటనలో పేర్కొన్నారు. కాంపిటిషన్‌లో పాల్గొన్న 24మంది విద్యార్థులు ప్రతిభచాటి బహుమతులు అందుకున్నారన్నారు. విద్యార్థులు కాంపిటిషన్‌లో ప్రతిభచాటడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ తిరుపతయ్య సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.మధుకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**-హాజరవుతున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**జహీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:**
ఈ నెల 12వ తారీఖున పట్టణంలో జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మైనార్టీ ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని గోరి ప్యాలెస్‌లో విందును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్‌లు హాజరవుతున్నారన్నారని ఎమ్మెల్యే మాణిక్‌రావు పేర్కొన్నారు.

## పెద్దమ్మతల్లి వార్షికోత్సవంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు

**వెల్దుర్తి, మార్చి 11, ప్రభాతవార్త:**
మండలంలోని మానేపల్లి గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి చతుర్థ వార్షికోత్సవంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్, ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, గిరిజన మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి రాములునాయక్, నాయ కులు నగేష్, యాదగిరి, మండల అధ్యక్షుడు దాసు, ఓబిసి మోర్చా నాయకుడు వెంకటేశం, మహిళా మోర్చా నాయకురాలు మోనిక, మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులు వెంకటేశం, గుల్ల ఎల్లం, నర్సింలు, ప్రవీణ్, రాజు, తిరునాయకులుతో పాటు పలువురు పాల్గొని పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వ హించి ఆమె ఆశీస్సులు పొందారు.

## జడ్పి పాఠశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

**మనోహరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్లకల్‌లో 10 వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి కృష్ణ తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు నాగరాజుగౌడ్, గ్రామ ఉపసర్పంచి వీరబోయిన ప్రవీణ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జోన్నోజు రంగాచారి, ఎఎంసి చైర్మన్ కురుమున్నీసా, నరేందర్‌రెడ్డిలు హాజరయ్యారు. పదవతరగతి, 9వ తరగతి ఉపాధ్యాయులు మమత, నాగిరెడ్డి, స్టెల్లా రాణి, రత్నశ్రీల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అనంతరం 10వ తరగతి విద్యార్థినీవిద్యార్థులకు హాల్ టికెట్లను నాగరాజుగౌడ్, ప్రవీణ్, రంగాచారి ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా అందజేశారు.

# నీటి ఎద్దడిపై గ్రామసభలో గందరగోళం



నేలపై కూర్చున్న సభ్యులు

**కొండాపూర్, మార్చి 11, ప్రభాతవార్త:**
కొండాపూర్ మండలం పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో బుధవారం గ్రామసభ పోలీస్ సిబ్బంది సమక్షంలో జరిగింది. గ్రామసభలో గ్రామస్థులను నేలపై కూర్చోబెట్టి సమావేశం నిర్వహించడంపై సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. దీనిపై అధికారులు స్పందించడంతో గ్రామసభలో తీవ్ర గందరగోళం నెలకొంది. గ్రామంలో గతసంవత్సరం అక్టోబర్ 2024లో నీటి ఎద్దడి నివారించేందుకు బిఆర్‌ఎస్ నాయకుడు వహీద్ బోరునుంచి నీటి సరఫరా చేశామని పేర్కొంటూ రూ.6లక్షలు డ్రా చేయడం ఎలా జరిగిందని వార్డ్‌సభ్యులు ప్రశ్నించారు. దీనికి సంబంధించిన రుజువులు చూపాలని వారు డిమాండ్‌చేశారు. ఈ ప్రశ్నలకు పంచాయతీ కార్యదర్శి, సర్పంచి దురుసుగా ప్రవర్తించారని గ్రామసభ సభ్యులు ఆరోపించారు. అదేవిధంగా స్ట్రీట్‌లైట్ల పేరుతో రూ.1.74లక్షలు దుర్వినియోగం చేశారని కూడా ఆరోపించారు. గ్రామంలో కొన్ని అభివృద్ధి పనులు చేయకుండానే మొరం వేసినట్లు ఎంబి రికార్డుల్లో చూపించి మాజీసర్పంచి నిధులు కాజేశారని గ్రామస్థులు ఆరోపించారు. మాజీసర్పంచిపై చర్యలుతీసుకోవాలని డిమాండ్‌చేశారు. సమస్యలపై గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు సర్పంచి, పంచాయతీ కార్యదర్శిని నిలదీయడంతో గ్రామసభలో ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి పోలీస్‌సిబ్బందితో గ్రామసభకు చేరుకొని ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా గ్రామసభ సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు. గ్రామానికి రూ.14లక్షల బడ్జెట్ పంచాయతీకి వచ్చిందని, ఆనిధులతో ఎక్కడ అభివృద్ధిపనులు చేపట్టారో వివరాలు వెల్లడించాలని కాంగ్రెస్‌నాయకులు, వార్డ్‌సభ్యులు ప్రశ్నించారు. సర్పంచి, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచి ప్రశ్నించినవారిపై దురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తూ వీరిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని నాయకులు సురేష్, అనిల్, రాజు, అశోక్, వార్డుసభ్యులు విఠల్, కిరణ్, జలీల్ తదితరులు డిమాండ్‌చేశారు.

## రాంతీర్థంలో తాగునీటి సమస్యకు చెక్

**-బోరు మోటారు ప్రారంభించిన సర్పంచి**

**న్యాల్‌కల్, మార్చి 11, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని రాంతీర్థం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు గ్రామసర్పంచి శ్రీనివాస్‌రెడ్డి చెక్‌పెట్టారు. గ్రామంలో 12గంటల క్రితం కొత్తగా త్రవ్వించిన బోరుకు కొత్తమోటారును బిగింపచేసి ప్రజలకు తాగునీరు సరఫరాచేశారు. తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచి శ్రీనివాస్‌రెడ్డికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలపడంతోపాటు అభినందించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టేకూర్‌లో విద్యార్థులకు తాగునీటి సరఫరా

**న్యాల్‌కల్, మార్చి 11, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని టేకూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తాగునీరు సరఫరా అయ్యేలా గ్రామసర్పంచి సంగీతనాగేశ్వర్ చర్యలు తీసుకున్నారు. గ్రామంలోన మైబు సుభాని దర్గానుంచి పాఠశాలవరకు పైప్‌లైన్ ఏర్పాటు చేసి, వాటర్‌ట్యాంక్‌కు మరమ్మతులు చేయించి విద్యార్థులు తాగునీరు అందజేసారు. సర్పంచి సంగీతనాగేశ్వర్, పంచాయతీ కార్యదర్శి విగ్నేశ్వర్‌లకు పోషకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైపాల్ నాందేవ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.